# రచన

ఇంటింటి పత్రిక

సంపుటి : 4
సంచిక : 4
జూలై : 2004

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **సూర్యోదయం** చిత్రకారుడు : **డా॥ యస్.వి. రామారావు** (చికాగో, ఇల్లినాయ్)



చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్: (ఆ) : 27071500 (ఇ) : 27077599

*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*



**సంపాదకీయం..... 5**

## కథలు

అభయారణ్యంలో ఏంబర్
- వేమూరి వేంకటేశ్వరరావు (డెవిస్, కాలిఫోర్నియా) ... 14

కథాప్రహేళిక: కుంతి - కుమారి
- సత్యం మందపాటి (ఆస్టిన్, టెక్సాస్) ... 24

ఒక శీత కథ
- కలశపూడి శ్రీనివాసరావు (రోస్టన్ హైట్స్, న్యూయార్క్)... 28

అజ్నబీ
- విప్లవ్ (బ్రోకెన్‌యారో, ఓక్‌లాండ్) ... 33

ఒక వేలితో చూపిస్తే....
- తాడికొండ కె. శివకుమార శర్మ (రెస్టన్, వర్జీనియా) ... 37

పెద్దమ్మ
- వేదుల చిన్న వేకంట చయనులు (వియన్నా, వర్జీనియా)... 49

గిఫ్ట్ - జె.యు.బి.వి. ప్రసాద్ (క్యుపర్టినో, కాలిఫోర్నియా) ... 54

పరదేశి - 'కామేశ్వర' (న్యూటన్, మసాచుసెట్స్) ... 66

అపరంజి - జి. రామకృష్ణశాస్త్రి (లీడ్స్, ఇంగ్లండ్) ... 72

గామా పంతులు
- ఏల్చూరి విజయరాఘవరావు (స్ప్రింగ్ ఫీల్డ్, వర్జీనియా)... 74

బుష్ రామాయణం చదివి ఉంటే!!
- ఖరిడేహాల్ వేంకటరావు (సికింద్రాబాద్) ... 82

కథాపీఠం:: సార్వభౌముడు
- 'సాహితి' (వడ్డేపల్లి, వరంగల్ జిల్లా) ... 86

## కవితాలంకారికులు

డా. సి. నారాయణరెడ్డి (హైదరాబాద్) ... 2

ఎన్. అరుణ (హైదరాబాద్) ... 40

శారదాపూర్ణ శొంఠి (చికాగో, ఇల్లినాయ్) ... 73

డా. యస్.వి. రామారావు (చికాగో, ఇల్లినాయ్) ... 98

కిరణ్ ప్రభ (శాంతాక్లారా, కాలిఫోర్నియా) ... 99

## ప్రత్యేక రచనలు

అంకితం వెంకట నరసింగరావు
- వాయుపుత్ర (లా జోలా, కాలిఫోర్నియా) ... 12

ఫ్రాన్స్‌లో తెలుగు కబుర్లు
- దీనాబొొస్సె (లా గారెన్నీ కొలంబస్, ఫ్రాన్స్) ... 68

## శీర్షికలు

ఉత్తర రచన ... 6

పజిలింగ్ పజిల్
-అవసరాల రామకృష్ణారావు (విశాఖపట్నం) ... 8

మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 11

సాహితీవైద్యం -వసుంధర (హైదరాబాద్) ... 61

చిన్ని Note లో ఎన్నెన్నో
-అవసరాల రామకృష్ణారావు (విశాఖపట్నం) ... 94

రచనా సమీక్ష ... 96

## విశేష రచన

నాట్యసేవకుడి నిష్క్రమణ
- కౌండిన్యస (హైదరాబాద్) ... 97

## సీరియల్ రచనలు

ఇంత రక్తపాతం ఎందుకు? ... 41
బెంగాలీ: సమరేష్ మజుమ్‌దార్
తెలుగు : ఆర్.వి. లక్ష్మీదేవి (విశాఖపట్నం)

అమెరికాలక్షేపం ... 81
- వంగూరి చిట్టెన్‌రాజు (హ్యూస్టన్, టెక్సాస్)

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు,
అమెరికా కీలుబొమ్మ కబుర్లు - డా. వేదా (మారియెట్టా, అట్లాంటా)

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్
రోడ్, హైదరాబాద్-500001
ఫోన్:4614641, 4602491

***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**'చె**ప్పేవన్నీ శ్రీరంగనీతులు...' అన్న సామెత రాజకీయనాయకులందరికీ (వావిలాల వంటి కొందరు మహానుభావులు మినహాయింపు) వర్తిస్తుంది. ప్రజాధనం దుర్వినియోగం గురించి ప్రతి ఒక్క రాజకీయుడూ గొంతు చించుకుంటూ ఉంటాడు. ఈ సందర్భంలో 'ఉల్లిపాయ పులుసు' గురించి చెప్పే హరికథా కథకుడు గుర్తుకు రాక మానదు.

తమ శక్తి మీదనో, తమ నియోజకవర్గంలోని ఓటర్ల మీదనో నమ్మకం లేక కొందరు రెండు చోట్ల పోటీ చేసి ఎన్నికల్లో గెలవడమూ – దరిమిలా ఒకచోట ఎంపికను వదులుకోవడమూ మనకందరికీ తెలిసిందే! ఆ వదలుకున్న స్థానానికి మళ్ళీ ఎన్నికలు – మళ్ళీ కోట్ల రూపాయల ప్రజాధనం వ్యయం కావడం, ప్రభుత్వ యంత్రాంగం తమ రోజువారీ విధులకు దూరం కావడం.... ఇవన్నీ ఎవరి కోసం??? పార్టీలు మారే ఒలెంపిక్ కప్పగంతుల ఛాంపియన్లూ మనకు తెలుసు. రాత్రికి రాత్రి పార్టీ మారి ఎన్నికల్లో గెలవడం, మళ్ళీ పార్టీ మారి మరోసారి ఆ నియోజకవర్గం ఎన్నికకు మార్గం ఏర్పరచడం ఎంతవరకు సబబు? అందుకు ఖర్చుపెట్టే కోట్ల రూపాయలను ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు వినియోగించవచ్చును గదా! అబ్బే – మనది ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామిక దేశాల్లో ఒకటి కదా – అందుకే ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉండాలి. ప్రజాధనం పట్ల రాజకీయ నాయకులకు చిత్తశుద్ధి ఉన్ననాడు ఒకరు కేవలం ఒకే నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనీ, కారణాలు ఏవైనా ఒకసారి ఎంపిక అయినవారు ఆ పదవిని వదులుకోవలసి వస్తే, ఆ పదవికి పోటీపడి రెండవ స్థానంలో ఉన్నవారికి ఆ పదవి దక్కుతుందనీ రాజ్యాంగపరంగా నిర్ణయిస్తే కొన్ని వేల కోట్లు మిగుతు తేలుతుంది. ప్రజాధనం ఉపయుక్తమైన పనులకు అక్కరకొస్తుంది. మన ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ఇలాంటిది జరిగే అవకాశం మృగ్యం అని మనందరికీ తెలుసు. అయినా ఆశించడం మానవ లక్షణం గదా!

❁❁❁

ఎన్నికల్లో ద్విపాత్రాభినయనం గురించి తల్చుకున్నప్పుడు మనలోని కొందరు రచయితలు గుర్తుకు రాక తప్పలేదు. తమ మీదనో, తమ రచనల మీదనో, నిర్వాహకుల మీదనో అపనమ్మకం కారణంగా ఒక రచననే రెండు పత్రికలకీ, రెండు పోటీలకీ ఒకేసారి పంపిస్తుంటారు. ఇది అనైతికం. ఇలా ప్రవర్తించడానికి వారికి ఉన్న కారణాలు వారికుంటాయి. పీత కష్టాలు పీతవన్నట్లు ఆయా నిర్వాహకులకు కూడా తగిన ఇబ్బందులుంటాయి. దీనివల్ల చివరికి నష్టపోయేది ఆయా రచయితలేనన్నది నిర్వివాదాంశం. రాజకీయ నాయకులలా కాకుండా కనీసం రచయితలు సంయమనం పాటించి ఇలాంటి అలవాట్లకు తిలోదకాలివ్వాలని కోరుకోవడంలో తప్పులేదు గదా!

**140**

ఇది లెటర్ అనడం కన్నా నాకు కలిగిన సందేహాన్ని నివృత్తి (clarify) చేసుకోవడమే! మాకు రేడియో ఆరు (Indian section)లో మొదట "రస్నా!" అనే డ్రింక్ Sponsor చేయబడింది. అది ఒక క్విజ్ ప్రోగ్రాం. మూడు జవాబులతో వున్న ప్రశ్న. ఒక ప్రశ్న ఇలా అడిగారు: *(భారతంలో మొట్ట మొదటగా మాటలు రూపంగా వెలువడిన భాష ఏది? (I mean spoken Language) 1. Sanskrit 2. Hindi, 3. Tamil.)*

ఇందులో పాల్గొన్న వ్యక్తి Confused గా చివరకు "తమిళ్" అని చెప్పాడు. ఆ తరువాత అలాంటిదే మరొక క్విజ్. Three beauties of London అన్న facial beauty program. అలాంటిదే మరొక ప్రశ్న. ద్రావిడ భాషలలో మొట్ట మొదటగా వెలువడిన అంటే మూల భాష ఏది? అందుకు బదులు - తమిళం. తమిళంలో నుండి వెలువడినవే మిగత ద్రావిడ భాషలు అనిర్వచనం ఇచ్చారు. ఇది కరక్టా...? నాకు వూహ తెలిసినప్పటినుండి మా తెలుగు మాస్టార్లు అలా చెప్పింది లేదు. కనీసం ఏ పుస్తకాలలో చదివింది లేదు. నాకు తమిళం మాట్లాడడం తెలుసు. కాని తెలుగులో పద సౌందర్యం, వాక్ పటుత్వం మరే భాషలో నాకు కనిపించలా! చివరకు హిందీలో కూడా! హిందీ పదాలు కొన్ని సమయాలలో కత్తిరించినట్లు వుంటవి. తమిళులకు వారి భాష మీద వున్న మమకారం, ఈ ప్రపంచంలో మరెవరికీ వుండదు, వారి వారి మాతృభాష మీద. ఇక్కడ తెలుగు వారు మన భాషను తమిళంతో కలిపి హింసించడం ఒక వైపేతే, అరవ సినిమాలలో ఒక తెలుగు వ్యక్తిని తెచ్చిపెట్టి లేక తమిళ వ్యక్తి ద్వారానే హారిబుల్‌గా మాట్లాడనిచ్చి ఒక వేళాకోళమైన భాష తెలుగు అన్నట్లు చిత్రిస్తుంటారు. వింటున్న నాకే నిజంగా అది మన భాషా అన్న అనుమానం; 'రచన' చదివేటప్పుడు




'ఛీ! ఛీ! అలా ఎందుకవుతుంది. ఇంత అద్భుతమైన పదజాలంతో కూడిన కథలు, వ్యాసాలు, విశేషాలు చదువుతుండగా - నా బుర్రలో ఇలాంటి అల్పమైన ఆలోచన ఏం వస్తున్నది అని నన్ను నేనే తిట్టుకుంటాను.

సో, నా సందేహానికి సమాధానం 'రచన' లోనే కాక మన మేధావులు మలేసియా National Daily News paper (NEW STRAIT TIME)లో ఆంగ్ల భాషలో ప్రచురణకు పంపితే తప్పొప్పులు ఎవరివని అర్థం అవుతుంది. మన భాష గురించి మిగతా paper readersకి తెలుస్తుంది. ఒకవేళ రేడియో నిర్వాహకులది నిజమయితే అది 'రచన'లోనే సరిపుచ్చుకుంటాను. ఇది నా రిక్వెస్ట్.

పైన చెప్పిన పేపర్ చిరునామా: *The Editor, New Straits Times, 31, Jalan Riong, 59100, Kuala Lumpur. Fax : 03-2282 3001. e-mail: letters@nstp.com.my*

*P. Sammajya Lakshmi,*
*(కౌలాలంపూర్, మలేసియా)*

## వచ్చే సంచికలో...

**డా॥ ఉన్నవ గోపాలకృష్ణ (రవి) స్మారక కథల పోటీ ఫలితాలు**

**+**

**కథా ప్రహేళిక ఫలితాలు**

అనుకోని అతిథిలా ఒకటవ తారీకు నాడే నా చేతికి అందిన 'రచన'ని చూసి ఆశ్చర్యం, ఆనందం కలిగింది. చందా కట్టిన తర్వాత మరి పోస్టల్ వారి మహిమో, లేక పొరపాటున రెండు సంచికలు మిస్ అయాను. తర్వాత ఫోన్ చేస్తే శాయిగారు అభిమానంగా వాటిని పంపారు. "మే" రచన 1వ తా॥నే అందింది. ఈ సంచికలోని అన్ని కథలు కూడా వాస్తవ సంఘనల్ని చూపకనే చూపుతున్నాయి. 'నిలువు దోపిడీ' కథలో ఎన్నో వేల మైళ్ళ దూరం నుంచి, మరెన్నో డాలర్ల ఖర్చు చేసుకుని అయిన వాళ్ళని, ఆత్మీయుల్ని చూద్దామని గంపెడాశతో వచ్చే వాళ్ళకి ఇక్కడి బంధువుల ప్రవర్తన నిరాశ కలిగించడం సహజం. ఆ విషయాన్నే రచయిత చక్కగా చెప్పారు.

'ప్రీతి గన్నేరు' కథ చక్కటి సైంటిఫిక్ రీజనింగ్‌తో హృదయాన్ని హత్తుకునేలాగా వుంది. ఒకటికి రెండుసార్లు చదివాను. దేవుడి పూజకి పనికిరాకపోయినా మానవాళికి మహోపకారం చేస్తున్న ప్రీతి గన్నేరు ఎంతో గొప్పది. దేవుడు సృష్టించి వాటిలో ఏదీ నిరుపయోగం కాదు అని తెలియజేస్తోంది. మన చుట్టూ ఎన్నో మొక్కలు, లతలు, పూవులు, వాటిల్లో ఔషధ విలువలు ఎన్నో వుండి ఏదో ఒక వ్యాధికి మందులా పనిచేస్తున్నాయి.

మన ప్రాచీనులు, ఋషులు వాటితోటే వైద్యం చేసేవారు. అయితే పెరటి చెట్టు మందుకి పనికిరాదు అన్నట్లుగా వాటి ఉపయోగాన్ని, విలువల్ని మనం కనిపెట్టలేక పోతున్నాము.

'రచన'లోని ప్రతి కథా కూడా ఆణిముత్యమే. కాలానుగుణంగా వస్తున్న మార్పులకి ఒడంబడకుండా 'రచన'ని చక్కటి సాహిత్య పత్రికగా తీర్చిదిద్దుతున్న సంపాదకులు అభినందనీయులు.

**వేదుల పార్వతి, హైదరాబాద్**

# పాత 'రచన'లు పొందే విధానం

**చా**లా కాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | సంచికలు | | వెల | | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | US $ 30 | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 15. | మార్చి '00 నుండి డిసెంబర్ '00 | 8 | రు. 150/- | US $ 48 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 *(2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా)* | 11 | రు. 190/- | US $ 60 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 17. | జనవరి '02 - డిసెంబర్ '02 (దీపావళి ప్రత్యేక సంచికతో సహా) | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 18. | జనవరి '03 - డిసెంబర్ '03 | 12 | రు. 240/- | US $ 54 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేషన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**12 సంచికలకు :: రు. 216 మాత్రమే!**
**(రు. 24 ఆదా!)**
**24 సంచికలకు :: రు. 408 మాత్రమే!**
**(రు. 72 ఆదా!)**
**36 సంచికలకు :: రు. 612 మాత్రమే!**
**(రు. 108 ఆదా!)**
**48 సంచికలకు :: రు. 816 మాత్రమే!**
**(రు. 144 ఆదా!)**
**60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!**
**(రు. 180 ఆదా!)**
**100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!**
**(రు. 500 ఆదా!)**
**జీవిత చందా : రు. 6000 మాత్రమే!**

### విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
12 సంచికలకు
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
60 సంచికలకు
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
***జీవిత చందా :*** **US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను

**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :.................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ...................................................................

.................................................................................................

.................................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount Rs..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **40/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**55/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

**140**

**1-9-286/3,**
**విద్యానగర్,**
**హైదరాబాద్ - 500 044**

Your e-mail ID : ...............................................................




అంకితం వెంకట నరసింగరావుగారు కృష్ణా నదీ తీరంలో స్థిరపడిన ఒక ప్రాచీన వంశంలో క్రీ.శ. 1827లో పుట్టారు. నరసింగ రావుగారి తండ్రి మచిలీపట్నం నవాబు కొలువులో దివానుగా పని చేసేవారు. మేనమామ గంజాంలో ఈస్ట్ ఇండియా కంపెనీ వారి వద్ద దుబాషీ ఉద్యోగం చేస్తూండేవారు. నరసింగరావుగారు చిన్న తనంలోనే తండ్రిని కోల్పోగా విశాఖ పట్నానికి తరలించి అక్కడున్న అమ్మమ్మా, తాతయ్యల సంరక్షణలో ఉంచారు. ఆయన విద్యాభ్యాసం తొలిదశలో మిస్టర్ పోర్టర్ వద్దా, ఆ తరువాత ఉత్తర సర్కారులలో ఆధునిక విద్యకి పితామహుడిగా పేరుబడిన రెవరెండ్ జే. హే (ఎమ్.ఎ., డి.డి.), వద్ద సాగింది.

చిన్న వయస్సులోనే ఈస్ట్ ఇండియా కంపెనీ సేవలో చేరి, డెప్యూటీ కలెక్టర్ పదవికిలోకి చాలా తక్కువ కాలంలోనే ఎదిగారు. కొంతకాలం ఇట్లా సాగుతూండగా, ఒకనాడు నరసింగరావు గారి అత్తగారు స్వర్గస్థులయ్యారు. ఆమె, కూతురైన అచ్చమ్మగారి పేరున పెద్ద ఆస్తిని వదిలి, షేర్‌మొహమ్మద్ పురము, యెంబరం జమీందారీలకి వారసత్వాన్ని అందజేసింది. ఈ ఆస్తిని నిర్వహించే బాధ్యత నరసింగరావుగారిపై పడింది. ఆ కారణం చేత ఆయన కంపెనీ సేవకి రాజీనామా ఇచ్చారు. ఆస్తిలో భాగంగా ఒక చిన్న వేధశాల (అబ్సర్వేటరీ) ప్రాప్తించినది. ఈ వేధశాల 19వ శతాబ్దపు బ్రిటిష్ ఇండియాలో ఒక వినూత్నమైన శాస్త్రీయ ప్రయత్నమని చెప్పవచ్చు; 1840లో శ్రీమంతుడైన జమీందారూ, అచ్చమ్మగారి తండ్రీ అయిన శ్రీ గోడే వెంకట జగ్గారావుగారు (1819-56), వారి ఇంటి దగ్గర డాబా గార్డెన్స్‌లో, స్వతంత్ర ఖగోళ (ఆస్ట్రనామికల్), వాతావరణ శాస్త్ర (మీటియరలాజికల్) వేధశాల స్థాపించారు.

మదరాసు వేధశాల ఖగోళ శాస్త్రజ్ఞునిగా 1830లో నియమించబడి, ఐదు సంపుటా



# అంకితం వెంకట నరసింగరావు

## (1827-1892)

లలో ఖగోళ పరిశీలనలపై ఒక ఉద్గ్రంథాన్ని ("ఆస్ట్రనామికల్ అబ్సర్వేషన్స్"), దక్షిణ దిశలోని 11015 నక్షత్రాల స్థానాలని సూచించే ప్రఖ్యాతి గాంచిన ఒక పట్టికనీ (మద్రాస్ జెనరల్ కేటలాగ్) రచించిన మిస్టర్ థామస్ గ్లాన్విల్ టేలర్‌గారి (1804-48) వద్ద జగ్గారావుగారు ఖగోళ శాస్త్ర శిక్షణ పొందారు; ఈ శిక్షణ కోసం ఆయన ప్రత్యేకంగా మదరాసు వెళ్ళారు. డాబా గార్డెన్స్ వేధశాల పరికరాలలో జగ్గారావుగారే ప్రతిష్ఠించిన 'సంక్రమణ యంత్ర'మొకటి (ట్రాన్సిట్ ఇన్‌స్ట్రుమెంట్) ఉండినది. జగ్గారావుగారు సుసంపన్నుడైన జమీందారే కాక, ఒక వర్షమాపక పరికరాన్నీ (ఫ్లూవియో మీటరు), వాయు దిక్సూచినీ (ఆనెమోస్కోపు) సృష్టించిన మేధావి కూడా.

కంపెనీ సేవకి స్వస్తి చెప్పి అత్తగారి నుండి ప్రాప్తించిన ఆస్తిని నిర్వహించడం మొదలు పెట్టిన నరసింగరావుగారికి తీరిక, వెసులుబాటూ చేకూరాయి. ఈ సావకాశములో ఖగోళ శాస్త్ర పరిజ్ఞానాన్ని ఆర్జించాలన్న సంకల్పం కలిగింది. ఈ శాస్త్రం

**వాయుపుత్ర**

లోని మూలసూత్రాలని ప్రథమంగా డాక్టర్ హే వద్ద నేర్చి, పేరుపొందిన ఆంగ్ల ఖగోళ శాస్త్రజ్ఞులతో ఉత్తర ప్రత్యుత్తర సంభాషణలు జరిపారు. ఈ సంభాషణల ద్వారా విశేష సహాయాన్ని పొంది మామగారు వదిలిన ఖగోళ స్థాపనాన్ని (ఆస్ట్రనామికల్ ఇన్‌స్టాలేషన్) అభివృద్ధి చేశారు. అంతేగాక, 1874లో ఒక కొత్త వేధశాలను కట్టించి, దానిలో ఒక 6 అంగుళా మధ్య తల దుర్భిణి (ఈక్వటోరియల్ టెలిస్కోపు), ఒక సంక్రమణ చక్రం (ట్రాన్సిట్ సర్కిల్) - ఇంకా, ఒక నక్షత్ర గడియారం (సైడీరియల్ క్లాకు) పొందుపరిచారు.

ఖగోళాన్ని పరిశీలిస్తూ, వేధశాలతో కాలక్షేపం చేస్తున్న తరుణంలో, నరసింగ రావుగారికి భారత కేంద్ర ప్రభుత్వం వారు విశాఖపట్టణంలో గౌరవనీయమైన వాతావరణ శాస్త్ర విలేకరి పదవిని ఇచ్చారు. ప్రభుత్వం వారు ప్రతి సాయంకాలమూ, నియమిత సమయాన్ని తెలియజేయడానికి ఫిరంగి నొకటి పేల్చేవారు. ఆ ఆచారం 1871, సెప్టెంబరు 20న ముగిసింది. అంతట నరసింగరావుగారు ఆ రివాజుని కొనసాగించేందుకు అయ్యే ఖర్చులు తాను భరించదలచుకున్న ఉద్దేశము తెలుపాగా, మదరాసు ప్రభుత్వం వారు దానిని ఒక ప్రత్యేక స్థితిగా పరిగణించి, సమ్మతించారు. అప్పటినుండి, ప్రయోజనాత్మకమైన ఈ సంస్థ చాలా కాలం పోషించబడింది. నరసింగరావుగారే స్వయంగా వేధశాలలోని నక్షత్ర గడియారంతో సమయాన్ని కొలిచి, కాలవ్యత్యాసాన్ని ("ఎఱ్ఱర్" మరియూ

*(మిగతాభాగం పత్రికలో చదవండి)*

# నాట్యసేవకుడి నిష్క్రమణ

గత యాభై సంవత్సరాలుగా తెలుగు నాటక రంగంలో గరిమెళ్ళ రామ్మూర్తిగారి పాత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయంగా రాసుకోవచ్చు. నటుడిగా కంటే నాట్య సేవకుడిగా, దర్శకునిగా కంటే దక్షతగల నిర్వాహకుడిగా, రచయితగా కంటే ఒక ఉద్యమకారుడిగా తెలుగు నాటక ప్రియులు రామ్మూర్తిని ఎన్నటికీ మరచిపోరు. శ్రీకాకుళంలో పుట్టి విశాఖపట్టణంలో ఎం.ఎ. చదివి, హైదరాబాద్‌లో ఉద్యోగిగా స్థిరపడి కొన ఊపిరి దాకా నాటకరంగంలో మునిగి తేలిన ఈత తెలియనివాడు రామ్మూర్తి.



గరిమెళ్ళ రామ్మూర్తి
(4-7-1936 :: 3-6-2004)

కాలేజీ రోజుల్లో అంతర్ కళాశాలలకు నిర్వహించబడే ఆంధ్రా అభ్యుదయ ఉత్సవాలలో 'మహామంత్రి తిమ్మరుసు' నాటకంలో 'తిమ్మరసు'గా నటించి ఉత్తమ నటుడి బహుమతి అందుకొన్నాడు. శ్రీకాకుళంలోని నటరాజ కళాసమితి ద్వారా ప్రముఖ నటులు జె.వి. సోమయాజులు, జె.వి. రమణమూర్తి మొదలైనవారితో కలిసి అనేక నాటకాలలో పాల్గొన్నాడు. 1958లో ఢిల్లీలో జరిగిన జాతీయ యువజనోత్సవాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున 'ఢాకినీ' అనే నాటకంలో 'మాంత్రికుడి' పాత్ర ధరించిన ఘనత కూడా రామ్మూర్తికే దక్కింది. ఆ రోజుల్లోనే ఆంధ్ర నాటక కళాపరిషత్తు వారి నాటక పోటీలలోనూ, విజయనగరంలో నిర్వహించబడే రాఘవ నాటకోత్సవాలలోనూ రామ్మూర్తి నటుడిగా, నిర్వాహకుడిగా పాల్గొనేవాడు. ఆంధ్ర నాటక కళాపరిషత్తు జీవిత సభ్యుడిగా మూతపడిన పరిషత్తుని పునరుజ్జీవితం చేయాలనే తపనతో గత రెండు దశాబ్దాలుగా ఎంతో శ్రమించిన రామ్మూర్తికి ఫలితం దక్కలేదు. మూయబడ్డ పరిషత్తు తలుపులు తెరుచుకోలేదు.

హైదరాబాద్ అకౌంటెంట్ జనరల్స్ ఆఫీసులో 1961లో ఉద్యోగంలో చేరిన రామ్మూర్తి తన రంగస్థల కాంక్షను పదిమందితో పంచుకోవాలని కొత్త రంగస్థలాలను ప్రారంభించాడు. ఎ.జి. ఆఫీసులో తెలుగు నాటక సమితి కార్యకలాపాలను విస్తృతం చేశాడు. హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంక్షేమ సమితి తరపున ప్రతీ ఏటా జంట నగరాలలోని వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తమ కళానైపుణ్యాలని ప్రదర్శించడానికి, వార్షిక పోటీలను నిర్వహించడానికి రామ్మూర్తి కారకుడయ్యాడు. అదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులకి బహుభాషా నాటక పోటీలు ప్రారంభించడానికి కూడా రామ్మూర్తే కారకుడు. 1969లో ఢిల్లీలో నిర్వహించిన మొట్టమొదటి జాతీయ నాటక పోటీలలో ఆంధ్రప్రదేశ్ నుంచి రామ్మూర్తి సారథ్యంలో ప్రదర్శించబడిన 'కీర్తిశేషులు' నాటక ప్రదర్శనకి మొదటి బహుమతి రావడం ఆంధ్రులు గర్వించదగిన విషయం.

1982లో అఖిల భారత కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాటక పోటీలు హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించిన ఘనత రామ్మూర్తిదే. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సభ్యునిగా, రాష్ట్రస్థాయి జానపద కళోత్సవాలనూ, అఖిల భారత బాలల నాటకోత్సవాలే కాక, 1975లో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణలోనూ రామ్మూర్తి పాత్ర మరిచిపోలేనిది. ఒక్క హైదరాబాద్‌లోనే కాక రాష్ట్రంలోని వివిధ నాటక పోటీల నిర్వహణ సంస్థలకు రామ్మూర్తి సలహాదారుడు. అలుపెరుగని నాటకోద్యమకర్త.

'టిక్కెట్టు కొని నాటకం చూడాలి' అనే ప్రచారంతో కొందరు పెద్దలతో కలిసి రామమూర్తి 'రసరంజని' అనే సంస్థను హైదరాబాద్‌లో స్థాపించాడు. గడిచిన పదేళ్ళలో 'రసరంజని' రామమూర్తి జీవితంలో ఒక భాగమైపోయింది. దురదృష్టమేమిటంటే రామమూర్తి వ్యాధితో మూలబడితే, 'రసరంజని' మూలబడింది. 'రసరంజని' వ్యవస్థాపకులలో పెద్దలలో నెల రోజుల వ్యవధిలో జె.వి.




ఎక్కడిదని ఈ నీడ
నా వెంట వస్తున్నది
కాకతాళీయంగా,
ఓ బిస్కట్ ఇస్తే తిన్న
కుక్కపిల్లలా, సరదాగా
నేనాగితే ఆగుతుంది.
నే చూస్తే, నా వంకే చూస్తుంది.
పరుగుతీస్తే పోటీ పడుతుంది,
వదలకుండా బంటులా,
పర్మిషన్ లేకుండా
నా అంతర్గత రూపాన్ని దిగమ్రింగిందేమో!
నేనైనా ఆగుతానేమో-
దిబ్బలు, కొలనులు అడ్డం వస్తే.
దానికి మాత్రం అవేమి అడ్డురావు.
ఎంతలోతు కొలనైనా, భయం లేకుండా
నీటిపై తేలి, నడిచిపోతుంది నీడ.
చూసిన ప్రతి దిబ్బల ఆకారాల్లా
తానూ ఒంపులు తిరుగుతూ,
ఎత్తు పల్లాలతో కలిసిపోతూ,
నీవూ నేనూ ఒకటేనని -
సల్లాపాల్లోకి దిగుతుంది,
ప్రతి దిబ్బతో.
నన్ను మించిన ముస్తాబు చేసికొని
కించపరచదు, అందరి ముందు నన్ను.
నిజానికి నాకంటే అందంగా ఉండి ఉండాలి.
ఒకవేళ, తననే
నన్ను మించిన అందగాడనుకుంటారేమో అని,
చూచిన సుందరాంగులు
తననే ప్రేమిస్తారేమోనని,
ఎవరికి కనుపించనీయకుండా, ముఖాన్ని,
నిలువెల్లా నల్లటి బురఖాతో కప్పుకొని,
తోడుగా, మూగగా నడిచే,
నా మీద దయదల్చిన నీడకు -
నిజంగా ఋణపడిలేనూ? నేను. ●

సోమయాజులు, గరిమెళ్ళ రామమూర్తి కన్ను మూశారు. 'రసరంజని' ఎప్పుడు కళ్ళు తెరుస్తుందో వేచి చూడాలి.

ప్రపంచంలోనే అత్యద్భుతమైన కుటుంబ నాటక వ్యవస్థ 'సురభి' నాటక సంస్థ. మారుతున్న కాలంతో పాటు, అభిరుచులతోపాటు తగ్గిపోతున్న సురభి నాటక సంస్థలనీ, తరిగిపోతున్న సురభి కళాకారులనూ ఆదుకోవడానికి గత ఇరవై సంవత్సరాలుగా రామమూర్తి ఎంతో కృషి చేశాడు. కేంద్ర ప్రభుత్వం నుంచి వారికి సహాయ నిధులు మంజూరు చేయించడంలోనూ, వారిలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి ప్రముఖ దర్శకుడు బి.వి. కారంత్‌ని ఆహ్వానించి ఆయనతో శిక్షణ నిప్పించి, ఆయన దర్శకత్వంలో మూడు నాటకాలని రామమూర్తి రూపొందించాడు. 'సురభి' వారి మాటల్లో "వనారస గోవిందరావుగారు మాకు నాటకం నేర్పారు, గరిమెళ్ళ రామమూర్తిగారు మా నాటకాన్ని నిలబెట్టారు" - ఎంత మంచి మాటలు!

ఇన్ని సంస్థలను, ఇంతమంది కళాకారులని నిలబెట్టటానికి, జీవితాంతం కృషి చేసిన ఈ నాట సేవకుడు, ఈ భూమి మీద మరికొంత కాలం నిలవలేకపోయాడు. తెలుగు నాటక రంగంలో ఆత్రేయ లాంటి మరో రచయిత రావచ్చు. రాజారావు లాంటి మరో దర్శకుడు రావచ్చు. కె. వెంకటేశ్వరరావు లాంటి మరో మహానటుడు రావచ్చు. కాని గరిమెళ్ళ రామమూర్తి లాంటి నాట్య సేవకుడు మరొకరు రావడం కష్టం.

❁

**- కౌండిన్యస**

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai, Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044.
Regional Office : Flat No. 104; 48-8-19, Dwarakanagar, Visakhaptnam - 530 016.
Printed at Charita Graphics, 1-8-540/2l, Chikkadpally, Hyderabad - 500 020.

# నువ్వు నాకర్థమైనట్లు..!!

- కిరణ్ ప్రభ



నువ్వు నాకర్థమైనట్లే వుంటావ్...
- కొన్నిసార్లే అన్నీ ప్రశ్నార్థకాలు...!

నువ్వు నాకర్థం కావలసిన అవసరం...
-ఒక్కోసారి ఉందనిపిస్తుంది..!

నువ్వు నాకర్థమవడమంటే...
-నన్ను నేను తెలుసుకోవడమేనా...?

నువ్వు నాకర్థమయ్యే మార్గంలో..
- ఎన్ని మెరుపులు, ఎన్ని వెలుగులు.
-ఎన్ని దివ్వెలు, ఎన్ని కాగడాలు...!!

ప్రపంచం శరపరంపర సంధిస్తుంటే
చిరునవ్వుల కవచంతో ముందడుగేస్తావ్...!
సమస్యలు చీకటి తెరలు దించుతుంటుంటే...
చిరునవ్వుల సిరివెన్నెలతో సిద్ధమౌతుంటావ్...!
బ్రతుకు సుడిగుండమై బెదిరిస్తే..
చిరునవ్వుల తీరంలో పిచ్చుకగూళ్ళు కడుతుంటావ్...!
నమ్మకాలు ఇసుక తుఫానులైతే...
చిరునవ్వుల గుడారంలో విడిది చేస్తుంటావ్....!

అప్పుడప్పుడూ నువ్వు నాకర్థమౌతుంటావ్...!
అర్థమవడంలో కొత్త అర్థం స్ఫురిస్తుంటావ్....!!

●

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 2. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 3. | తెలుగువాడు **పైకొస్తున్నాడు-తొక్కేయండి!** | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **చెట్టు క్రింద చినుకులు** | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 5. | **గవర్నమెంటాలిటీ కథలు** | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మేడ్ ఇన్ అమెరికా** | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 7. | **కథామహల్ - 2000** | 25 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 8. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 11. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 12. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 13. | **నాటక దర్పణం** | డా॥ డి.యస్.యన్. మూర్తి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 14. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 15. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 16. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 18. | **ఎన్నారై కథలు** | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 19. | **చీకటిలో చందమామ** *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 20. | **జనారణ్యం** *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 23. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 25. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 26. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 27. | **ఆత్మధృతి** | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 28. | **వెలుగు వాకిట్లోకి....** | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 29. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 30. | **మధుమేహంపై విజయపథం** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 31. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 32. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్, తెలుగు: డా. తుర్లపాటి రాజేశ్వరి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 33. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 34. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** **పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

AMERICAN TELUGU ASSOCIATION
ATA

ఆంధ్రభూమి
దిన పత్రిక సహకారంతో

బహుమతుల మొత్తం
రూ.1,16,000

# అమెరికా తెలుగు సంఘం (ATA) నిర్వహిస్తున్న 4వ తెలుగు రచనల పోటీ

# తెలుగు సాహితికి ఆటా హారతి

## తెలుగు రచయితలకు ఆహ్వానం

తెలుగులో ఔత్సాహిక రచయితలను ప్రోత్సహించడానికి, లబ్ధప్రతిష్ఠుల సృజనాత్మక రచనా పాటవాన్ని సముచిత స్థాయిలో గుర్తించి సత్కరించడానికి అమెరికా తెలుగు సంఘం (ఆటా)వారు ఆంధ్రభూమి దినపత్రిక సహకారంతో భారతదేశంలో నాలుగవ తెలుగు సృజనాత్మక రచనల పోటీలను వివిధ ప్రక్రియల్లో నిర్వహిస్తున్నారు. డిసెంబరులో హైదరాబాద్ నగరంలో ఆటా నిర్వహించే కార్యక్రమంలో బహుమతుల ప్రదానం జరుగుతుంది..ఉత్సాహంగా పాల్గొని ఈ పోటీలను జయప్రదం చేయవలసిందిగా తెలుగు రచయితలందరికీ సాదర స్వాగతం.

### నిబంధనలు:

1. ఆంధ్రప్రదేశ్ లోపల, వెలుపల నివసిస్తున్న తెలుగు రచయితలందరూ ఈ పోటీల్లో పాల్గొనవచ్చు.
2. నవలకు, కథకు ఇతివృత్తం సాంఘికం. సమకాలిక జీవితాన్ని, ఉత్తమ జీవన విలువలను ప్రతిబింబించేదిగా వుండాలి. భాషలో, శైలిలో, కథనంలో కొత్తదనానికి, సృజనాత్మకతకు ప్రాధాన్యం. నిడివి: నవల వ్రాత ప్రతి సుమారుగా 200-250 పేజీలు, కథ వ్రాత ప్రతి సుమారుగా 8-10 పేజీలు, వ్యాసం 6-8 పేజీలు మించకపోతే మంచిది.
3. కవితల్లో సృజనాత్మకత ప్రయోగశీలత ముఖ్యం. వచన కవితే కావాలన్న నియమం లేదు. పద్యమైనా అభ్యంతరం లేదు. నిడివి జరూరు లేక A4 సైజులో మూడు పేజీలు మించరాదు. ఒక్క పేజీలో సరిపెట్టినా సంతోషమే.
4. పోటీకి వచ్చిన అన్ని రచనలూ ఆటావారికి చెందుతాయి. బహుమతి పొందిన రచనలను, సాధారణ ప్రచురణకు ఎంపికైనవాటిని తన ఇష్టానుసారం, వీలువెంబడి ప్రచురించే హక్కు 'ఆంధ్రభూమి'కి వుంటుంది. 'అమెరికా భారతి' తదితర ప్రచురణలలో వాటిని ప్రచురించే సర్వహక్కులూ ఆటావారికి చెందుతాయి.
5. బహుమతులపై నిర్వాహకులదే తుది నిర్ణయం. ఈ పోటీ విషయంలో ఏవిధమైన ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. సర్వ హక్కులు, బాధ్యతలూ 'ఆటా'వారివే.
6. రచన పూర్తిగా తన సొంతమనీ, దేనికీ అనుకరణగాని, అనువాదంగాని కాదని, ఇంతకు ముందు ఎక్కడా ప్రచురణ కాలేదని, మరే సంస్థ పరిశీలనలోనూ లేదని స్వదస్తూరితో రాసి సంతకం చేసిన హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి. రచనలు పంపే కవరుపై 'ఆటా పోటీ'కి అని స్పష్టంగా రాయాలి.
7. పోటీలో సాధారణ ప్రచురణకు కూడా స్వీకరించని రచనలను వెనక్కి పంపగోరేవారు తగిన స్టాంపులని అంటించిన కవరును జతపరచాలి.

### నవల
మొదటి బహుమతి : రు.50,000
రెండవ బహుమతి : రు.25,000

### కథ
ప్రథమ బహుమతి: రు.10,000
ద్వితీయ బహుమతులు(2)చెరి రు: 5,000
ప్రోత్సాహక బహుమతులు(2)చెరి రు:2,500

### కవిత
ప్రథమ బహుమతి: రు.2,500
ద్వితీయ బహుమతులు(2)చెరి రు: 1500
ప్రోత్సాహక బహుమతులు(3)తలా రు:1000

### వ్యాసం
అంశం: ఈ కాలపు తెలుగు
ప్రథమ బహుమతి: రు.2500
ద్వితీయ బహుమతులు(2)చెరి రు: 1500
ప్రోత్సాహక బహుమతులు(2)చెరి రు:1000

ఇ-మెయిల్ ద్వారా సంప్రదించాలంటే.
వంగూరి చిట్టెన్‌రాజు, ప్రధాన సంపాదకులు, "అమెరికా భారతి" email: rvanguri @ wt.net
ఎ.వి.ఎన్.రెడ్డి, అధ్యక్షులు, ఆటా
e.mail:President @ ataworld.org
ఎం.వి.ఆర్.శాస్త్రి, ఎడిటర్, ఆంధ్రభూమి
e.mail: mvrsastry @deccanmail.com

రచనలు పంపవలసిన చిరునామా:
ఎడిటర్
ఆంధ్రభూమి దినపత్రిక
36,సరోజినీ దేవి రోడ్, సికింద్రాబాద్ - 500 003

రచనలు మాకు చేరవలసిన ఆఖరుతేదీ:

| కథలు, కవితలు, వ్యాసాలు | నవలలు |
|---|---|
| జులై 31, 2004 | ఆగస్టు 31, 2004 |

MADHAV